కథ

# వాయులీనం

సిహెచ్. మాధురి శ్రీనివాస్

గుండెలు పిండే బాధతో, భారమైన హృదయంతో ఏమి జరుగుతుందో అర్థంకాని పరిస్థితులలోనే విమానం ఎక్కి కూర్చున్న నాకు అంతా అయోమయంగా అనిపిస్తోంది. విమానంలో అంతా హడావిడిగా వుంది. ప్రయాణీకులందరూ తమ బ్యాగ్‌లు, సూట్‌కేస్‌లు కేబిన్‌లలో పెట్టుకుంటూ, తమ తమ సీట్ల నెంబర్లు చూసుకుంటూ ఎవరి సీట్లలో వారు కూర్చుంటున్నారు. చాలారోజుల తరువాత తమ వారిని కలుసుకోబోతున్నామనే ఆనందం అందరి మొహాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఎయిర్ హోస్టెస్ ప్రయాణీకులందరిని ఎంతో సాదరంగా 'హలో! గుడ్ మార్నింగ్!' అంటూ ఆహ్వానిస్తోంది.

ఆ గుడ్ మార్నింగ్ నాకు తప్ప అందరికీ వర్తిస్తుంది. వాళ్లందర్నీ చూస్తుంటే నాకు ఈర్ష్యగా వుంది. 'భగవంతుడా! ఏమి పాపం చేశామని మా కుటుంబానికి ఈ శిక్ష!' ఒక్కసారిగా గుండె కలుక్కుమంది. నిన్న ఉదయం కాశ్యప్ నుండి వచ్చిన ఫోన్ పదే పదే జ్ఞప్తికి వస్తోంది. 'మీ అన్నయ్యకు యాక్సిడెంట్ అయి ఐ సి యులో వుంచారట' అన్న వాసు మాటలే నా చెవిలో మారుమ్రోగుతున్నాయి. ఆ వార్త విన్నప్పట్నుంచీ వాసు ఇండియాకు చేయని ఫోను లేదు. ఎంత డబ్బయినా ఫరవాలేదు, ప్రయత్నించండి నేను పంపుతాను. అన్న వాసు మాటలు కొంత వూరటనిచ్చినా నాకు మాత్రం అన్నయ్య ఎలాగ వున్నడో అనే బాధ గుండెను రంపంలా కోసేస్తోంది.


మా అమ్మా, నాన్నలకు మేమిద్దరమే సంతానం. అమ్మ లక్ష్మి. పేరుకు తగినట్లు లక్ష్మిదేవే! మహా యిల్లాలు. నాకూ, అన్నయ్యకు, నాన్నకు అడిగింది లేదు అనకుండా చేసి పెట్టేది. నాన్నకూడ అడిగింది కాదనకుండా యిస్తారు. మా కుటుంబమంతా చాలా అన్యోన్యంగా వుంటుందని అందరూ అంటుంటే గర్వపడేదాన్ని. అటువంటిది ఈరోజు మరోలా.... వూహించలేకపోతున్నాను.

విమానం వేగంగా కదులుతోంది. నా మనసు మరింత వేగంగా పరిగెడుతోంది. కదులుతున్న మేఘాలు జరిగిపోయిన గతాన్ని నా ముందుకు తెస్తున్నాయి. అన్నయ్య జ్ఞాపకాలు వద్దనుకుంటున్నా నన్ను ఆలోచింపజేస్తున్నాయి.

అన్నయ్యా, నేను పేరుకు అన్నా చెల్లెళ్లమయినా స్నేహితుల్లా కలిసిమెలిసి వుండేవాళ్లం. తను నాకన్నా సంవత్సరమే పెద్ద. తను ఏనాడూ నామీద కోపంగాని, చికాకుకానీ చూపించలేదు సరికదా నేను తనని ఏమన్నా పట్టించుకునేవాడు కాదు. ఎప్పుడూ నన్ను, అమ్మని ఆటపట్టిస్తూ వుండేవాడు. చదువు విషయంలో మంచి మంచి సలహాలు ఇస్తూ చదివించేవాడు. ఒంట్లో బాగుండక అన్నయ్య స్కూలు మానేస్తే నేనూ తనతో సమానంగా వెళ్లను అని మారాం చేయడం తలుచుకుంటే నాకు యిప్పటికీ నవ్వు వస్తూ వుంటుంది.

అన్నయ్యా, నేనూ ప్రతి సంవత్సరం శెలవులకు తాతగారి ఊరు ఏలేశ్వరం వెళ్లిపోయేవాళ్లం. నాన్నకు శెలవు కుదరకపోయినా అమ్మ మా యిద్దరిని అక్కడ దిగబెట్టి రెండురోజులుండి వచ్చేసేది. అన్ని వూర్ల నుండి పిన్నికూతుళ్లు, పెద్దమ్మ గారిపిల్లలు, మామయ్యల సంతానం అందరూ అక్కడే కలుస్తుండటంతో యిల్లంతా సందడిగా వుండేది. అందరం కలిసి పొలంలోకి వెళ్లి ముంజులు, చెరుకులు, తేగలు తింటూ సాయంత్రం వరకూ సరదాగా గడిపేవాళ్లం. దగ్గరలోనే వున్న ఏటిలో స్నానం చేస్తూ మురిసిపోయేవాళ్లం. జలుబు చేస్తుంది అని అమ్మమ్మ కేకవేస్తోంటే ఒకరి మొహాలు ఒకరు చూసుకుని నవ్వుకునే వాళ్లం. ఇసుక తిన్నెలపై గూడుకట్టుకుని గెంతులేస్తూ యిసుక జల్లుకునేవాళ్లం. ఇలా అల్లరి చేస్తే యింక తాతగారి ఊరు పంపను అని నాన్న అంటే బుంగమూతి పెట్టేవాళ్లం. మమ్మల్ని ఓదారుస్తూ అమ్మమ్మ ముద్దలు తినిపించి పడుకోబెట్టేది. పండుగలలో అమ్మమ్మ చేతి జంతికలు, పోకుండలు, అరిసెలు, కోవా అన్నీ తింటూ యింట్లో కేరమ్స్, తొక్కుడు బిళ్లలాంటి ఆటలు ఆడుతూ, అంత్యాక్షరీలు పాడుకుంటూ కాలక్షేపం చేసేవాళ్లం. అన్నయ్య, బుజ్జి, శంకర్‌లు క్రికెట్ ఆడుతూ మమ్మల్ని దగ్గరకు రానిచ్చేవారు కాదు. మేము ఏడుపు మొహాల్తో తాతగారికి ఫిర్యాదుచేస్తే యిష్టంలేకపోయినా మాచేత ఫీల్డింగ్ చేయించి పొమ్మనేవారు. అంత సరదా అయిన బాల్యం అన్నయ్యతో గడిచింది.

ఇప్పటికి ప్రతీ సంవత్సరం అమ్మమ్మ ఇంటికి వెళ్తూనే వుంటున్నాము. ఆడపిల్లలందరికీ పెళ్లిళ్లయి, వారి పిల్లలతో వారికి సరిపోతోంది. పిల్లల అరుపులు, ఏడుపులతో యిల్లంతా రణగొణధ్వనిగా మారుతుంటుంది.





## పూజ చేసిన గందరగోళం!

చాలా కాలంగా వార్తల్లోకి రాకుండా వున్న పూజాభట్, ఉన్నట్టుండి ఓ సంచలనవార్తతో మళ్లీ వెలుగులోకి వచ్చింది. టీవీలో వీజేగా పనిచేస్తున్న రణ్‌వీర్‌శోరే తనకు రక్షకుడుగా వుంటానంటూ వచ్చి, అర్ధరాత్రి వేళ తన పడగ్గదిలోకి దూరి, నా మీద అత్యాచారం చేయబోయాడంటూ ఫిర్యాదు చేసింది పూజ. తనకేదో ఆపరేషనై విశ్రాంతి తీసుకుంటుండగా, అతనట్లా రావటం, తనను పట్టుకోవటం, అతని గుండె మీద పళ్ల గుర్తులు పడేలా తాను గట్టిగా కొరకటం అన్నీ జరిగాయంది. రణ్‌వీర్ మాత్రం తనదేం తప్పు లేదనీ, తాగేసిన పరిస్థితిలో పూజ తనను కరిచిందనీ, తరువాత ఆమె సోదరుడు వచ్చి తన మెడ మీద ఇనుపకమ్మీతో గట్టిగా కొట్టాడనీ పోలీసులకు చెప్పాడు. ప్రస్తుతం పూజ తండ్రీ, సినీనిర్మాత అయిన రణ్‌వీర్ తండ్రీ ఇద్దరికీ మధ్య సయోధ్య చేయుటానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతా చేస్తే రణ్వీర్, పూజ బాయ్‌ఫ్రెండేనట!

ఎన్.

ఉద్యోగాల్లో స్థిరపడిన మగపిల్లలు వారి వారి ఉద్యోగ విషయాలు చర్చించుకుంటూనే పండుగలు గడిపేవారు. అల్లుళ్లు సినిమాలు, షికార్లతోనూ, పెద్దవాళ్లు పిండివంటల గురించి మాట్లాడుకుంటూ వుండగానే తెలియకుండానే రోజులు గడిచిపోయేవి. ఈ సంవత్సరం దసరాకు కూడా ఎలాగైనా వెళ్లాలని వాసుతో అంటూ వుండేదాన్ని. కాని ఈలోపే ఇలా విషయం తెలిసి వెళ్లడం భయంకరంగా అనిపిస్తోంది. ఇటువంటి ప్రయాణం అవుతుంది అని వూహించలేదు. అన్నయ్యతో సరదాగా సెలవులను గడుపదలచుకున్న నా మనస్సు 'అన్నయ్యకు ఏమీ కాకూడదు' అని పదే పదే ఘోషిస్తోంది.

ఎయిర్ హోస్టెస్ తీయని స్వరానికి తిరిగి ఈలోకం లోనికి వచ్చి బరువెక్కిన కళ్లతో ఆ అందమైన విగ్రహాన్ని చూశాను. ఆ ఎయిర్ హోస్టెస్ మరొక్కసారి నవ్వుతూ 'తినడానికి ఏంకావాలి' అని అడిగేసరికి వాసు జ్యూసు తీసుకొని రమ్మన్నాడు.

'నీవు చాలా డల్‌గా వున్నావు మీ అన్నయ్యకు ఏం కాదు. 'బెంగపెట్టుకోకు' అన్న వాసు ఓదార్పు మాటలకు నాకు మరింత ఏడుపొచ్చి అతని భుజం మీద వాలిపోయాను. 'మనమా బండి అన్నయ్యకు కొని ఇవ్వకపోతే ఈ యాక్సిడెంట్ అయ్యేది కాదు కదా!' అన్న నా మాటలకు 'అదేంకాదు. భగవంతుడు చేసిన నిర్ణయాన్ని కాదనడానికి మనం ఎవరం బండి లేనివారికి యాక్సిడెంట్ అవ్వదా? అని నా తలమీద నిమిరి సముదాయిస్తుంటే ఎంతో ధైర్యం వచ్చినట్లయింది.

వాసు నాకు స్వయానా మేనమామ కొడుకు. మాకు పెళ్లయి రెండు సంవత్సరాలవుతోంది. బాగా కష్టపడి చదివి ఈరోజు అమెరికాలో ఉద్యోగం సంపాదించుకునే స్థితికి వచ్చాడు. అతని మాటంటే మా అందరికీ వల్లమాలిన గౌరవం. ఈ రెండేళ్లలో బయట ఒక అల్లుడుగా కాక ఓ పెద్ద కొడుకుగా మా కుటుంబానికి అండగా నిలుస్తున్నాడు. అన్నయ్య కూడా యీ మధ్యనే బొబ్బిలిలో మార్కెటింగ్ ఉద్యోగంలో చేరి నాన్నగారికి అందివస్తున్నాడు. వాడిది తిరిగే ఉద్యోగం కావడం వల్ల వాసు అభిమానంగా నీకు నచ్చిన బండి కొనుక్కోమని చెక్ పంపేయడం, అన్నయ్య సరదాపడి బండి కొనుక్కోవడం జరిగింది. ఇంతలోనే ఈ ఘోరాన్ని విన్నాం. బావ, బావమరుదులిద్దరికీ ఒకరంటే ఒకరికి అమితమైన ప్రేమ మూలంగా వాసు కూడా చాలా షాక్‌కు గురైనట్లు కనిపిస్తున్నాడు. ఎంత ఖర్చయినా అమెరికా తీసుకొనివచ్చి నయం చేయించాలని కూడా ఆరాటపడుతున్నాడు.

ఇలా నా ఆలోచనలు వేగంగా పరిగెడుతుండగానే విమానం మలేషియా చేరింది. ఇంకా ఇండియా రాలేదా అని బాధపడుతూ విమానం దిగాను. వాసు పనిచేసే టాటా కంపెనీ వారు అప్పటికప్పుడు స్పెషల్ కోటాలో టికెట్స్ యిప్పించడం వల్ల మలేషియాలో ఎక్కువసేపు వెయిట్ చేయాల్సి వచ్చింది. అక్కడేవున్న లాడ్జికి చేరుకొని స్నానాలు చేసి మధ్యాహ్నం రెండు గంటలకు పెరుగు అన్నంతో హోటల్‌లో భోజనం అయిందని అనిపించాము. రాత్రివరకు ఫ్లైయిట్ లేకపోవడం వల్ల ఏడుస్తూనే ఆ రూములో గడిపాము. వాసు కూడా డల్‌గా వున్నాడు. నిద్రలో అన్నయ్య నా పెళ్లిలో అప్పగింతల సమయంలో ఏడ్చిన ఏడుపే నాకు జ్ఞాపకం వస్తోంది. వాడి ఏడుపు చూడడం అదే మొదటిసారి. తిరిగి నేను అమెరికా వెళ్తున్నప్పుడు కూడా అలాగే వీడ్కోలు ఇచ్చాడు. అది నేను మరిచిపోలేకపోతున్నాను. ఒక్కొక్కప్పుడు నాకు అన్నయ్య చిన్నకుర్రాడిలా కనిపించేవాడు. వాడిది చిన్నపిల్లవాని మనస్తత్వం. అటువంటి అన్నయ్య ఈరోజు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ప్రాణాలతో పోరాడుతున్నాడనే ఊహ భరించలేకపోతున్నాను. వాడికేం కాకూడదు అని మరల మరల మొక్కని దేవుళ్లు లేరు. మొక్కని మొక్కు లేదు. అన్నయ్య బతికే వుంటాడని నమ్మకంగా వుంది.

రాత్రి ఏడు గంటలకు తిరిగి మలేషియాలో ఎయిర్ పోర్టుకు చేరుకుని లగేజీ చెక్ చేయించుకునే సమయంలో ఒక తెలుగు ఫ్యామిలీ పరిచయమైంది. ఓ పెద్దావిడ సుమారు 50 సంవత్సరాల వయస్సు వుండవచ్చు. నన్ను చూసి అమ్మా మీరు ఆంధ్రావాళ్లలాగా వున్నారు. అవునా? అంటూ నా వైపు ఆసక్తి చూసింది.

అసలే విచారంగా వున్న నాకు నోట మాట రాలేదు. నా సమాధానం కోసం ఎదురు చూడకుండా 'ఏంటమ్మా అందరూ ఇండియా వెళ్తోంటే హుషారుగా వుంటారు. నీవు అలా విచారంగా కనిపిస్తున్నావేంటి? పెద్దావిడను కాబట్టి అడుగుతున్నాను. మరోలా అనుకోకమ్మా' అన్న ఆవిడ సముదాయింపు వినగానే ఎంతో దగ్గర బంధువు పలకరించినట్లయింది. వాసు కల్పించుకొని అన్నయ్య యాక్సిడెంట్ గురించి చెప్పడం, ఆ మాత్రం దానికి అంత వర్రీ అయి బెంబేలు పడడం ఏంటమ్మా! ఈ రోజుల్లో వైద్యం ఎంతో అభివృద్ధి చెందింది కదా. ఎటువంటి

యాక్సిడెంటయినా నయం చేయవచ్చు. పైగా మీ అన్నయ్యకు చిన్న యాక్సిడెంట్ అయి వుంటుంది. భగవంతుడున్నాడు. ఆయన్ను నమ్ముకుంటే అన్యాయం జరగదు. పైగా నా వద్ద ఓ మృత్యుంజయ మంత్రం వుంది. అది చదువుకో. మంచే జరుగుతుంది అంటూ తన బేగ్‌లో వున్న పేపరు తీసుకుని మంత్రం ఒకటి రాసి యివ్వడం, అది భగవంతుని ప్రసాదంగా భావించి కళ్లకద్దుకొని నేను చదువుకోవడం జరిగింది. ఆయుర్దాయం భగవంతుడు ముందే నిర్ణయించినప్పటికీ ఏదో నమ్మకం నా చేత ఆ మంత్రాన్ని అనేకసార్లు జపించేలా చేస్తోంది. వేరే ధ్యాస లేదు. సుమారు పది గంటలకు మలేషియన్ ఎయిర్ లైన్స్ ఫ్లయిట్ గాలిలోకి ఎగిరింది. ఎంత వద్దనుకున్నా ఆలోచనలు చుట్టుముట్టేస్తున్నాయి. మంత్రం యిచ్చిన ఆ పెద్దావిడ కోసం ఫ్లయిట్‌లో పరికించాను. వెనుక సీటులో ఆమె నా వైపు చూసి పలకరింపుగా నవ్వుతున్నారు. అన్నయ్యలేని ఒంటరితనం తలుచుకుంటే భయం వేస్తోంది. అలా జరగదు అని మొండిగా నన్ను నేనే సంబాళించుకుంటూ మంత్రం చదువుకుంటూ వాసు వడిలో కళ్లుమూసుకుని పడుకున్నాను. మా యిబ్బందులతో సంబంధం లేని విమానం మమ్మల్ని గమ్యం చేర్చడానికి ఆరాటపడుతూ వేగాన్ని పుంజుకుంటోంది. మెనూకార్డు పట్టుకుని దగ్గరకు వచ్చిన ఎయిర్ హోస్టెస్‌తో వెజిటేరియన్ భోజనం ఆర్డర్ యిచ్చి వాసు నన్ను లేపాడు. డిన్నర్ తేలిగ్గా అయిందనిపించాము. విమానం చెన్నై చేరుతోందని ఎనౌన్స్‌మెంట్. అర్ధరాత్రి రెండు గంటలకు అది చెన్నై చేరింది.

ఫార్మాలిటీస్, చెకింగ్ పూర్తి చేయించుకొని లగేజీతో టాక్సీమీద బయల్దేరి అడయార్‌లో వున్న వాసు ఫ్రెండ్ శివకుమార్‌గారి ఇంటికి చేరాము. ఈస్ట్ కోస్ట్‌కు యింకా టైముండడంవల్ల వారింటికి వెళ్లి వద్దామని వాసు చెప్పాడు. ఇండియా చేరిన దగ్గర్నుండి టెన్షన్ ఎక్కువవుతోంది. ఏ వార్త వినవలసి వస్తుందోనన్న ఆలోచనలతో ఎలాగో ఆ మూడుగంటలూ గడిపి తిరిగి రైల్వే స్టేషన్‌కు వచ్చి ట్రైన్ ఎక్కాము. ఇంటికి ఫోన్ చేసే ధైర్యం చాలడం లేదు. ఏడు గంటలకు చెన్నై వదిలిన ఈస్ట్ కోస్ట్ అమితమైన వేగంతో ప్రయాణించి సాయంత్రం ఆరు గంటలకు రాజమండ్రిలో మమ్మల్ని దింపింది. మీకు తప్పక శుభం జరుగుతుందన్నట్లుగా ఎర్రలైట్ పచ్చదనం నింపుకోవడం శుభసూచకంగా మనస్సుకు హాయినిచ్చింది. ఏ విషయం వినవలసి వస్తుందో నన్న భయం మనసును పట్టి పీడిస్తుండగా మృత్యుంజయ మంత్రం జపిస్తూ చుట్టూ పరికించి చూసిన నా కళ్లకు అల్లంత దూరంలో ఝాన్సీ ఆంటీ, అంకుల్, గాంధీ మామయ్యలు నవ్వుతూ కనిపించడంతో ప్రయాణంలో పడిన నరకయాతన మటుమాయమయినట్లయింది.

'అన్నయ్య ఎలాగున్నాడు' అని నేను ఆత్రుతగా అడిగాను. ఆంటీ 'బాగానే వున్నాడు' అని ముక్తసరిగా సమాధానం చెప్పడంతో నాక్కొంత అనుమానమొచ్చినా అన్నయ్యకేం జరిగి వుండదు యింకా ఐసియులోనే వుండి వుంటాడని మనసు సమాధానపరిచింది. వాసు లగేజ్ తో పాటు మా వెనుకనే బాబూ మామయ్యతో మాట్లాడుతూ వస్తున్నాడు. టాక్సీ మాట్లాడుకుని ఇంటికి చేరాం. ప్రతి ఫ్లోర్‌లోనూ అందరి దృష్టీ మా మీదే వున్నట్లనిపిస్తోంది. వారి కళ్లలోనికి చూడడానికి భయమేసింది. మరొక్కసారి మృత్యుంజయ మంత్రం జపిస్తూనే మా ఫ్లోర్‌కు చేరుకున్నాం. మా క్వార్టర్ బంధువులతోనూ, స్నేహితులతోను నిండి ఉంది. మేము చేరుకోగానే గుమ్మం దగ్గర నిలబడ్డ ప్రసాద్ అంకుల్, కృష్ణారావు అంకుల్, ఆచారి అంకుల్, గోపి బావలు నాకు మార్గం యివ్వడంకోసం ఒకవైపుకు జరగడంతో ఎదురుగా కనిపించిన దృశ్యం నానోట మాటరాకుండా చేసింది. అగరువత్తుల ధూపంతో రవి అన్నయ్య ఫోటోలో నవ్వుతూ దండలో కనిపించేసరికి, ఏం జరిగిందో తెలియని స్థితిలోకి వెళ్లిపోయాను. మెలుకువ వచ్చేసరికి నా మంచం ప్రక్కనే స్టెతస్కోపుతో వున్న డాక్టర్ కనిపించడంతో ఒక్కసారిగా వింతగా అందరి వైపు పరికించి చూశాను. 'మన ఇంట్లో బుల్లి రవి త్వరలో పుడుతున్నాడు' అని అత్తయ్య నాతో చెప్పింది. ప్రక్కనే వున్న రామాలయం నుండి--

'జాతస్యహి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద వలహార్యేర్థే నత్వం శోచితు మర్హసి'

--అని భగవద్గీత శ్లోకం వినిపించడంతో మరోసారి నా మనసు మూగబోయింది... ఆలోచనలను వాయువులో లీనం చేస్తూ........

■

## మళ్లీ కలిశార్ట!?

బాలీవుడ్ నటి మహిమాచౌధరి, ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు లియాండర్ పేస్ ఆ మధ్య వేసుకున్న చెట్టపట్టాలు వదలకుండా తిరిగారనే వార్త విపరీతంగా చెప్పుకున్నారు. ఇద్దరూ ముందు కాదన్నా, ఆటు తరువాత "అవున్నిజమే, ఇద్దరం ఒకర్నొదిలి మరొకరం వుండలేము" అని బాహాటంగా ప్రకటించారు. ఉన్నట్టుండి ఇద్దరూ ఏవో అభిప్రాయభేదాల వల్ల విడిపోయారని కూడా వినిపించింది. పార్టీలూ, ఫంక్షన్లలో ఎదురుపడ్డా ఎడమొహంపెడమొహంగా తిరిగారట. ఇప్పుడు మళ్లీ చెన్నయ్‌లో జరిగిన ఓ ఫంక్షన్ సందర్భంగా ఇద్దరూ మళ్లీ తమ గాఢప్రేమను తాజాగా వ్యక్తం చేసుకుని కలిసిపోయారట. ఫలితంగా పేస్ చక్కగా గడ్డం చేసుకుని చిన్న పిల్లాడిలాగా కనిపిస్తూ, ఆనందాన్ని ప్రకటించాట్ట. ఇంత కాలమూ జంట లేకుండా టెన్నిస్ పోటీల్లో కూడా ఓడిపోయాడేమో, ఇక నుంచీ అన్నీ విజయాలేనని మిత్రులూ, హితులూ ఆకాంక్షించారట.

ఎస్.



